క్లుప్తంగా

ఇళ్ల పట్టాల పంపిణీ



ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస రూరల్: నిరుపేదలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అండగా నిలుస్తోందని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. పట్టణంలోని స్పీకర్ క్యాంప్ కార్యాలయం ఆవరణలో మండలంలోని దూసి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ అర్హత గల పేదలకు ఇళ్ల పట్టాలను మంజూరు చేయడం నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో జగనన్న కాలనీల్లో అన్ని సౌకర్యాలతో ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇళ్ల నిర్మాణ పనులు త్వరతగతిన పూర్తిచేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సర్పంచ్ చిగురుపల్లి దశరథ ఉన్నారు.

వైవీ సుబ్బారెడ్డికి సత్కారం



వైవీ సుబ్బారెడ్డిని సత్కరిస్తున్న ఎంపీపీ, వైఎస్సార్‌సీపీ నాయకులు

నరసన్నపేట: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, జోనల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, శ్రీకాకుళం జిల్లా ఇన్‌చార్జి మంత్రి బొత్స సత్యనారాయణకు నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళి, పార్టీ నాయకులు బుధవారం సత్కరించారు. ఇచ్ఛాపురంలో పార్టీ సమావేశానికి వెళ్లి తిరిగి వస్తున్న వీరిని సత్యవరం కూడలి వద్ద పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలికారు. డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, నరసన్నపేట సర్పంచ్ బూరల్లి శంకర్, నరసన్నపేట సొసైటీ అధ్యక్షుడు పొన్నాన దాలినాయుడు, పార్టీ నాయకులు గుప్త, రాజాపు అప్పన్న, బొబ్బాది ఈశ్వరరావు, కనలప శేఖర్, పాట్నూరు సాయిప్రసాద్, వైశ్యరాజు కేశవరాజు తదితరులు పాల్గొన్నారు.

ఈ-కేవైసీ తప్పనిసరి

ఆమదాలవలస రూరల్: రైతులు తమ పంటల వివరాలను తప్పనిసరిగా ఈ-కేవైసీ నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి మెట్ట మోహన్‌రావు బుధవారం తెలిపారు. ఈ-క్రాప్ నమోదు చేయించుకున్న ప్రతీ రైతు తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించుకోవాలన్నారు. లేకపోతే పంటలు అమ్ముకునే సమయంలో, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పంట నష్టం, బ్యాంకులో రుణాలు పొందే సమయంలో ఇబ్బందులు పడే అవకాశాలు ఉంటాయన్నారు. మండలంలో ఇప్పటివరకు 96 శాతం వరకు ఈ-కేవైసీని పూర్తిచేయడం జరిగిందన్నారు. మిగిలిన రైతులు సమీపంలో గల రైతు భరోసా కేంద్రాల వద్ద ఈ-కేవైసీ చేయించుకోవాలని సూచించారు. ప్రతీ రైతు భరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయశాఖ సహాయకులు ఈ-కేవైసీ చేస్తున్నారన్నారు.


బాధితుల ఆందోళన



ఆందోళన చేస్తున్న పాలసీదారులు, ఏజెంట్లు

పాతపట్నం: మండల కేంద్రంలోని ఆస్పత్రి కూడలి సమీపంలో ఉన్న సహారా ఇండియా కార్యాలయం వద్ద పాలసీదారులు, ఏజెంట్లు బుధవారం ఆందోళన చేపట్టారు. డిపాజిట్లను ఆన్‌లైన్‌లో సెకరించి, డబ్బులు ఇవ్వడం లేదన్నారు. పాతపట్నంలోని సహారా ఇండియా కార్యాలయాన్ని కూడా మూసివేస్తున్నారన్నారు. 12 ఏళ్లుగా పాలసీదారులకు చెల్లింపులు జరగడం లేదని, ఆన్‌లైన్‌లో చేకరించిన డబ్బులు తక్షణమే చెల్లించాలన్నారు. అనంతరం తహసీల్దార్ రవిచంద్రకు వినతిపత్రం అందజేశారు. బి.సత్యానారాయణ, పి.వెంకటరావు, కె.శ్రీలక్ష్మి, జి.భాస్కరరావు, రాజు, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్యం



కూచిపూడి నృత్యం చేస్తున్న చిన్నారులు

పాతపట్నం: పాతపట్నంలోని నీలమణిదుర్గ అమ్మవారి ఆలయం వద్ద దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి శ్రీకాకుళం శ్రీకాంత్ ఆధ్వర్యంలో చిన్నారులు చేసిన కూచిపూడి నృత్యం అందర్నీ ఆకట్టుకుంది. పాతపట్నంతోపాటు పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి నృత్యాన్ని తిలకించారు.

నేడు మండల సమావేశం

సరుబుజ్జిలి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కిల్లి రమాదేవి అధ్యక్షతన గురువారం మధ్యాహ్నం 3 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేనరే ఎంపీడీఓ మురళీమోహన్ కుమార్ బుధవారం ప్రకటనలో తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

జగనన్న ఆరోగ్య సురక్ష..

ప్రజలకు రక్ష



సరుబుజ్జిలి: పురుషోత్తపురంలో వైద్య పరీక్షలపై ఆరా తీస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

పేద, సామాన్య కుటుంబాలకు గ్రామాల్లోనే మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ప్రజాప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు. బుధవారం పలు పంచాయతీల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. స్పెషలిస్టు వైద్యులు హాజరై రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కొత్తూరు: కొత్తూరులో హెల్త్ ఫైళ్లు అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం: చంగుడిలో రోగులకు మందులు అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



మెళియాపుట్టి: బాణాపురంలో పౌష్టికాహారాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పోలాకి: తలసముద్రంలో ఓపీ వివరాలను వైద్య సిబ్బందికి అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



నరసన్నపేట: మడపాంలో వైద్య పరీక్షల కోసం వచ్చిన రోగులు



హిరమండలం: హిరమండలం సచివాలయం-1లో వైద్య సేవలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



బూర్జ: కాళపర్తిలో పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, ఐసీడీఎస్ సిబ్బంది



బూర్జ: కాళపర్తిలో రోగుల పేర్లు రిజిస్ట్రేషన్ చేస్తున్న వైద్య సిబ్బంది



ఆమదాలవలస రూరల్: గాజులకొల్లివలసలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న వైద్య సిబ్బంది



జలుమూరు: జోనంకిలో పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న గ్రామస్తులు



నరసన్నపేట: మడపాంలో బీపీ తనిఖీ చేయించుకుంటున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యే రెడ్డి శాంతి
- గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి విశేష స్పందన



పొందూరు: రాపాకలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

పొందూరు: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేస్తున్నామని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని రాపాక సచివాలయం పరిధిలో గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా పథకాలు అందజేస్తున్నామన్నారు. సంక్షేమం, అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమాన ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి, సీఎం జగన్‌కు అండగా ఉండాలని కోరారు. వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు, పార్టీ మండల కన్వీనర్ పప్పల రమేష్‌కుమార్, పార్టీ నాయకులు కొంచాడ రమణమూర్తి, బండారు ప్రతాప్, గాడు నాగరాజు, బాడాన కృష్ణ, వండాన వెంకటరావు, సూరపునాయుడు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు అండగా ఉండాలి..

పొందూరు: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుండి నడిపిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ తిరిగి అధికారంలోకి తీసుకురావాలని స్పీకర్ తమ్మినేని సీతారాం పిలుపునిచ్చారు. పార్టీ అధిష్టానం పిలుపుమేరకు నవంబర్ 1 నుంచి 10వ తేదీ వరకు 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలం కేంద్రంలోని ఓ ప్రైవేట్ కల్యాణ మండలంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంపై కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలోనూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఏకైక సీఎం జగన్ అని అన్నారు. స్థానిక సంస్థల నుంచి కేబినెట్ వరకు సామాజిక న్యాయం స్పష్టంగా కనిపించిందని గుర్తుచేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ మాట్లాడుతూ.. రానున్న కాలం మనకు ఎంతో కీలకమని గుర్తుచేశారు. గృహసారథులు, కన్వీనర్లు మరింత బాధ్యతగా పనిచేసి, ప్రతీ ఇంటిని సందర్శించాలని సూచించారు. భావితరాల భవిష్యత్ కోసం సీఎం జగన్ అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు.

సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పాతపట్నం: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని కొరసవాడ గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కలిగించారు. ఇప్పటివరకు ఆయా కుటుంబ సభ్యులు పథకాలు ద్వారా పొందిన ఆర్థిక ప్రయోజనాలు వివరివంచారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన ప్రతీ ఒక్కరు గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే సంక్షేమ పథకాలు అందజేయటం జరుగుతుందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్‌కు అండగా నిలవాలని ప్రజలకు కోరారు. అడ్డదారుల్లో అధికారం పొందేందుకు, ప్రజలకు మాయమాటలు చెప్పేందుకు గ్రామాలకు వస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులను నమ్మవద్దన్నారు. ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్‌లు కె.అర్జునుడు, ఎం.తాతయ్య, సచివాలయ మండల కన్వీనర్ ఎనుగుతల సూర్యం, రాష్ట్ర దేవాంగుల కార్పొరేషన్ డైరెక్టర్ మంచు చంద్రయ్య, కర్రి లక్ష్మీనారాయణ, దొర పార్వతీశం, ఈఓపీఆర్డీ కృష్ణారావు, సర్పంచ్ జక్కర ఉమ, సచివాలయ ఉద్యోగులు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.



పాతపట్నం: కోరసవాడలో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

వైద్యరంగానికి ప్రభుత్వం పెద్దపీట



పీహెచ్‌సీ భవనం పనులు పరిశీలిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

సరుబుజ్జిలి: వైద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. పురుషోత్తపురం గ్రామంలో నిర్మిస్తున్న కిల్లి వెంకటప్పలనాయుడు స్మారక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులు బుధవారం పరిశీలించారు. పీహెచ్‌సీ భవన నిర్మాణ పనులు సకాలంలో పూర్తిచేయాలని అధికారులు ఆదేశించారు. ప్రజలకు వైద్యసేవలు మరింత అందుబాటులో తెచ్చేందుకు మండలానికి రెండో పీహెచ్‌సీ మంజూరు చేశామని తెలిపారు. 2024 జనవరి నాటికి పనులు పూర్తిచేసి ప్రభుత్వానికి అప్పగిస్తే ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ పరిశీలనలో మండల ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు, పంచాయతీ ఉపసర్పంచ్ పైడి నర్సింహప్పారావు, పార్టీ కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మూడడ్ల రమణ, ఆర్అండ్‌బీ జేఈ ఆంజనేయ నాయక్ పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలంలో నిర్మాణం అడ్డగింత



నిర్మాణదారులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ

నరసన్నపేట: స్థానిక పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలంలో నిర్మాణ పనులు చేపట్టేందుకు ఆమదాలవలస మండలానికి చెందిన ఓ వ్యక్తి ప్రయత్నం చేయగా అధికారులు బుధవారం అడ్డుకున్నారు. 50 ఏళ్ల నుంచి వివాదంగా ఉన్న ఈ స్థలం జిల్లా పరిషత్‌కు చెందినదని అధికారులు అంటున్నారు. గతంలో బోర్డు బంగ్లా ఉండేది. గొట్టిపల్లి రెవెన్యూ గ్రామంలో సర్వే నంబర్ 219/1 బీలో 38 సెంట్లు ఉంది. దీనిని అనేకమార్లు స్థానికులు ఆక్రమణలు చేసేందుకు ప్రయత్నాలు చేయగా అధికారులు అడ్డుకున్నారు. ఆమదాలవలస మండలానికి చెందిన ఓ వ్యక్తి పేరిట మూడు సెంట్లు రిజిస్ట్రేషన్ అయి ఉంది. సుడాకు ప్లాన్ అప్రూవల్‌కు పెట్టడం.. అనుమతులు ఇవ్వడం జరిగింది. దీంతో పనులు చేపట్టేందుకు వారం క్రితం ప్రయత్నాలు చేయగా.. ఎంపీడీఓ మధుసూదనరావు ఆధ్వర్యంలో పంచాయతీ అధికారులు అడ్డుకున్నారు. దీనిపై కోర్టుకు వెళ్లిన సదురు వ్యక్తి మళ్లీ పనులు చేపట్టేందుకు ప్రయత్నాలు చేయగా ఎంపీడీఓ అడ్డుకున్నారు. దీనిపై కొద్ది సమయం వాగ్వాదం జరిగింది. చివరికి పనులు ఆపేయడంతో అధికారులు వెనక్కి వచ్చారు. ఈ స్థలం ప్రభుత్వానిదని ఎంపీడీఓ తెలిపారు. 2000 సంవత్సరంలో నరసన్నపేటకు చెందిన ఓ వ్యక్తి.. ఈ స్థలంలోని ఆక్రమణలపై లోకాయుక్తకు వెళ్లారన్నారు. అప్పట్లో పలువురు అధికారులపై లోకాయుక్త చర్యలు తీసుకుందన్నారు. ఈ స్థలాన్ని కాపాడాల్సిన అవసరం తమపై ఉందన్నారు.

కష్టపడి పనిచేసే వారికే గుర్తింపు

- డీవీఈఓ ప్రకాశరావు



మాట్లాడుతున్న డీవీఈఓ ప్రకాశరావు

నరసన్నపేట: కష్టపడి పనిచేసేవారికే గుర్తింపు వస్తుందని డీవీఈఓ ప్రకాశరావు అన్నారు. రాష్ట్ర ఉత్తమ ప్రిన్సిపాల్‌గా అవార్డు పొందిన ప్రకాశరావుకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ప్రిన్సిపాల్ నారాయణ స్వామి అధ్యక్షతన అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీవీఈఓ మాట్లాడుతూ అధ్యాపకునిగా, ప్రిన్సిపాల్‌గా పలుచోట్ల పనిచేశానన్నారు. ప్రస్తుతం డీవీఈఓగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారన్నారు. తాను నరసన్నపేట కళాశాల పూర్వ విద్యార్థిని అని గుర్తు చేసుకున్నారు. ఇదే కళాశాలలో సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ కళాశాలల రూపురేఖలు మారాయన్నారు. అధ్యాపకులు సత్యనారాయణ, వదనగిరి, అప్పన్న, శాంతారావు, మల్లేసు, సోమశేఖర్, ఆనందరావు, రాంప్రసాద్, లక్ష్మీనారాయణ, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భూముల రీసర్వేతో మేలు

పాతపట్నం: జగనన్న శాశ్వత భూ హక్కు, భూ సర్వే రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని టెక్కలి డీఎల్‌పీఓ ఐ.వి.రమణ అన్నారు. మండలంలోని పెద్దలోగిడి, చిన్నలోడిగి గ్రామాల్లో జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్షపై బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. భూములు రీ సర్వే వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. భవిష్యత్‌లో జరిగే అన్ని లావాదేవీలను సురక్షితంగా చేయడానికి ల్యాండ్ టైటిల్ కార్డులు ఉంటాయన్నారు.

దేశ ఔన్నత్యాన్ని కాపాడాలి



మేరా మాటీ..మేరా దేశ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: దేశ ఔన్నత్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. పాతపట్నం గ్రామ సచివాలయం-1 వద్ద మేరా మాటీ..మేరా దేశ్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య సమయోధుల త్యాగాలను గుర్తుచేసుకోవాలన్నారు. ఎంపీడీఓ జయంత్ ప్రసాద్, ఈఓ కూర్మారావు, ఏఎంసీ చైర్మన్ అర్జునుడు, మండల సచివాలయ కన్వీనర్ సూర్యం, నాయకులు చీకటి రాజు, పంకజ్ దాస్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఔదార్యం..



మెకానిక్ షెడ్‌ను ప్రారంభిస్తున్న చందరరావు

కొత్తూరు: మండలానికి చెందిన విజయదుర్గ బైక్ మెకానిక్ సంక్షేమ సంఘం సభ్యులు ఔదార్యం చాటుకున్నారు. కొత్తూరుకు చెందిన తోటి మెకానిక్ కె.వెంకటరమణకు చెందిన మెకానిక్ షెడ్ పాడై ఇబ్బంది పడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న సంఘం సభ్యులు విరాళాల రూపంలో రూ.40 వేలు సేకరించారు. ఈ మొత్తం షెడ్ నిర్మించారు. షెడ్‌ను సంఘం అధ్యక్షుడు చందరరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చందరరావు మాట్లాడుతూ.. సంఘం సభ్యులు ఐఖ్యతతో మెలగాలన్నారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న తోటి మెకానిక్‌లకు ఈ విధంగా సహాయం చేయడం అభినందనీయమన్నారు. సంఘం ప్రతినిధులు పైల భాస్కరరావు, సన్నిబోయిన వెంకటరమణ, వంబరవెల్లి రమేష్, అగతమూడి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు నియామకపత్రాల అందజేత



నియామకపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: పాతపట్నం, మెళియాపుట్టి మండలాల్లోని పలు పంచాయతీలకు అంగన్‌వాడీ కార్యకర్తలు, మినీ సహాయకురాళ్లకు అధికారులు నియమించారు. వారికి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం అంగన్‌వాడీ కార్యకర్త, మినీ అంగన్‌వాడి కార్యకర్త, అంగన్‌వాడీ సహాయకులుకు నియామకపత్రాలను ఎమ్మెల్యే రెడ్డి శాంతి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుకుంటున్న పిల్లలను తమ పిల్లలుగా భావించి వారిని చూసుకోవాలని సూచించారు. సక్రమంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. పాతపట్నం అంగన్‌వాడీ పీఓ టి.విమలరాణి, సూపర్‌వైజర్లు ప్రియవద, సుజాత, అమరావతి, తదితరులు పాల్గొన్నారు.